11-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు అందరికీ జీవన్ముక్తి యొక్క మంత్రాన్ని ఇచ్చే సద్గురువుకు పిల్లలైన గురువులు, మీరు ఈశ్వరుని గురించి ఎప్పుడూ అసత్యాన్ని చెప్పలేరు"

ప్రశ్న:- క్షణంలో జీవన్ముక్తిని పొందేందుకు విధి మరియు దాని గాయనము ఏమిటి?

జవాబు:- క్షణంలో జీవన్ముక్తిని పొందేందుకు ప్రవృత్తిలో ఉంటూ కమలపుష్ప సమానంగా పవిత్రంగా అవ్వండి. కేవలం ఈ అంతిమ జన్మలో పవిత్రత యొక్క ప్రతిజ్ఞను చేసినట్లయితే జీవన్ముక్తి లభిస్తుంది. ఈ విషయంలోనే జనక మహారాజు ఉదాహరణ మహిమ చేయబడింది, వారు గృహస్థ వ్యవహారంలో ఉంటూ ఒక్క క్షణంలో ప్రతిజ్ఞ ఆధారంగా జీవన్ముక్తిని పొందారు.

పాట:- ఈ సమయము వెళ్ళిపోతోంది... (యహ వక్త్ జా రహా హై...)

ఓం శాంతి. తండ్రి అందరికీ క్షణంలో జీవన్ముక్తిని ఇచ్చేందుకు వస్తారు. సర్వుల సద్గతిదాత, జీవన్ముక్తిదాత ఒక్కరే అని గాయనము కూడా ఉంది. ఒక్క క్షణంలో జీవన్ముక్తి అని ఎందుకు అంటారు? ఏ విధంగానైతే జనక మహారాజు ఉదాహరణ ఉంది. వారు జనక్ కానీ భవిష్యత్తులో వారే అనుజనకునిగా అవుతారు. జనకుని విషయములో - వారికి ఒక్క క్షణంలో జీవన్ముక్తి లభించింది అని అంటారు, కానీ జీవన్ముక్తి అనేది సత్య-త్రేతా యుగాలలో ఉంటుందని అంటారు. గురువులు చెవిలో మంత్రాన్ని చెప్తారు, దానిని వశీకరణ మంత్రమని కూడా అంటారు. వారందరూ మంత్రాలను ఇస్తారు కానీ మీకు మహామంత్రము లభిస్తుంది, అదే జీవన్ముక్తి యొక్క మంత్రము. ఈ మంత్రాన్ని ఎవరు ఇస్తారు? బ్రహ్మాకుమారులు-బ్రహ్మాకుమారీలు. వారికి ఈ మంత్రము ఎక్కడి నుండి లభించింది? ఆ సద్గురువు నుండి. సర్వోత్తముడైతే ఒక్క తండ్రియే. ఆ తర్వాత పిల్లలైన మీరు సర్వోత్తములుగా అవుతారు. వాళ్లలో గురువులు సర్వోత్తములుగా ఉంటారు. సద్గురువు పిల్లలైన మీరు కూడా గురువులే. గీతను వినిపించేవారిని కూడా గురువు అని అంటారు. నంబరువారుగా అయితే ఉండనే ఉన్నారు. మీరు కూడా సత్యము మాట్లాడే గురువులు. మీరు ఎప్పుడూ ఈశ్వరుని గురించి అసత్యము చెప్పరు. మేము ఎప్పుడూ వికారాలలోకి వెళ్ళము అని తండ్రికి ప్రతిజ్ఞ చేయండి అని - మొట్టమొదటైతే మీరు పవిత్రత పైనే అర్థం చేయిస్తారు. అబద్ధాలు మొదలైనవి చెప్పకుండా ఉండడం అనేది సాధారణమైన విషయమే. అబద్ధమైతే అనేకమంది చెప్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఆ విషయము లేదు. ఇక్కడ ఉన్నది పవిత్రతకు సంబంధించిన విషయము. గృహస్థ వ్యవహారంలో ఉంటూ - మేము కమలపుష్ప సమానంగా పవిత్రంగా ఉంటామని ఈ అంతిమ జన్మలో మనం తండ్రితో ప్రతిజ్ఞ చేస్తాము. కావున ఇక్కడ ఇది ఉన్నది పవిత్రంగా ఉండటానికి సంబంధించిన విషయము. వారు ఇదైతే చాలా ఉన్నతమైన లక్ష్యము, ఇది జరగదు అని అంటారు. మీరు వాహ్, ఎందుకు జరగదు అని అంటారు. కమలపుష్ప సమానంగా ఉండడము అని అంటూ ఉంటారు... ఈ ఉదాహరణ శాస్త్రాలలో వ్రాయబడి ఉంది. తప్పకుండా తండ్రియే ఇటువంటి శిక్షణను ఇచ్చారు. భగవానువాచ లేక బ్రాహ్మణ ఉవాచ అని కూడా ఉంది. భగవంతుడు అందరికీ వినిపించరు, బ్రాహ్మణ పిల్లలే వింటారు. ఈ విషయాన్ని మీరు అందరికీ అర్థం చేయించాలి. పవిత్రత యొక్క విషయమే ముఖ్యమైనది. జనకుని వలె కమలపుష్ప సమానంగా పవిత్రంగా అవ్వాలి. అదే జనకుడు మళ్ళీ అనుజనకునిగా అయ్యారు. ఏ విధంగా రాధ అనురాధగా అవుతారు. ఎవరికైనా నారాయణ అన్న పేరు ఉంటే అతను భవిష్యత్తులో అనునారాయణుడిగా అవుతారు. ఇది ఖచ్చితమైన విషయము. కావున ఎవరు వచ్చినా వారికి అర్థం చేయించాల్సి ఉంటుంది. క్షణంలో జీవన్ముక్తి అని అయితే వినే ఉంటారు. గృహస్థ వ్యవహారంలో ఉంటూ ఉన్నత పదవిని పొందవచ్చు. మేము అనుభవంతో చెప్తున్నాము, ప్రగల్భాలు పలకడం లేదు. భగవానువాచ - భగవంతుడు అందరికీ తండ్రి అన్న ముఖ్యమైన విషయాన్ని అర్థం చేయించాలి. తప్పకుండా జీవన్ముక్తి దాత కూడా వారే. ఇది ప్రవృత్తిమార్గము. సన్యాసులది నివృత్తిమార్గము. వారు ఎప్పుడూ రాజయోగాన్ని నేర్పించలేరు. వారైతే ఇళ్ళూ-వాకిళ్ళను వదిలి పారిపోయేవారు. వారు ఈ జ్ఞానాన్ని ఇవ్వలేరు, ఇది రాజయోగము. గృహస్థ వ్యవహారంలో ఉంటూ కమలపుష్ప సమానంగా పవిత్రంగా ఉండాలి. సత్యయుగంలో భారత్ పవిత్ర ప్రవృత్తిమార్గముగా ఉండేది, నిర్వికారీ ప్రపంచముగా ఉండేది. రాజ్యములో స్త్రీ-పురుషులు ఇరువురూ కావాలి. కావున మేము అనుభవజ్ఞులమని అర్థం చేయించాల్సి ఉంటుంది. గృహస్థ వ్యవహారంలో ఉంటూ కమలపుష్ప సమానంగా పవిత్రంగా ఉండవచ్చు. మనం పవిత్రంగా అయ్యి తండ్రి ద్వారా పవిత్ర ప్రపంచానికి యజమానులుగా అవుతామని మనకు తెలుసు. పవిత్ర ప్రవృత్తి మార్గము ఉండేది, ఇప్పుడైతే అపవిత్ర ప్రవృత్తి మార్గము ఉంది. ఈ ప్రపంచమే భ్రష్టాచారీ ప్రపంచము. అది శ్రేష్ఠాచారీ

ప్రపంచము. రావణుడు భ్రష్టాచారులుగా చేస్తాడు, రాముడు శ్రేష్ఠాచారులుగా చేస్తారు. అర్ధకల్పం రావణ రాజ్యం కొనసాగుతుంది. భ్రష్టాచారీ ప్రపంచంలో భక్తి మార్గం ఉంటుంది. దాన-పుణ్యాలు మొదలైనవి చేస్తూ ఉంటారు ఎందుకంటే భ్రష్టాచారముంది. మనుష్యులు భక్తి, దాన-పుణ్యాలను ఎంతగానో చేస్తే, భగవంతుడు లభిస్తారని భావిస్తారు. భగవంతునికి భక్తి చేస్తారు. మీరు వచ్చి మమ్మల్ని శ్రేష్ఠముగా తయారుచేయండి అని అంటారు. భారత్ శ్రేష్ఠాచారిగా ఉండేది. ఇప్పుడు అలా లేదు.

భ్రష్టాచారులే శ్రేష్ఠాచారులుగా అవుతారు. భారత్ యొక్క కొత్త రచనకు సంబంధించిన కథ గురించి ఎవ్వరికీ తెలియనే తెలియదు. చిత్రాల ద్వారా మంచి రీతిలో అర్థం చేయించవచ్చు. అటువంటి చిత్రాలను తయారుచేయించాల్సి ఉంటుంది. ప్రతి సెంటరులోనూ ప్రదర్శనీ చిత్రాలు ఉండాలి. బాబా డైరెక్షన్లు ఇస్తారు. కావున చిత్రాలు మా వద్ద లేవు అని వ్రాసి ఇస్తే, అప్పుడు బాబా డైరెక్షన్లు ఇస్తారు - ఇవి తయారుచేసి అందరికీ పంపించండి, అప్పుడు అందరి వద్ద ప్రదర్శనీ చిత్రాలు ఉంటాయి అని. ఈ చిత్రాలు చాలా అర్థ సహితంగా ఉన్నాయి. మొట్టమొదట - మేము తండ్రి పిల్లలము అన్నది బుద్ధిలోకి రావాలి. భగవంతుడు స్వర్గాన్ని రచించేవారు. నరకము యొక్క రచయిత రావణుడు. చక్రము చిత్రములో 10 తలల రావణుని చిత్రాన్ని తయారుచేయండి. స్వర్గాన్ని చూపించే చక్రము చిత్రములో చతుర్భుజుని చిత్రాన్ని చూపించండి. ఇది రామరాజ్యం, ఇది రావణ రాజ్యం అని కూడా రాయవచ్చు. ఈ సమయంలో రావణుడు సర్వవ్యాపిగా ఉన్నాడు. అక్కడ మనము రాముడు సర్వవ్యాపి అని అనలేము. ఆత్మ-పరమాత్మ ఎంతోకాలము వేరుగా ఉన్నారు, తర్వాత సద్గురువు మధ్యవర్తిగా లభించడంతో సుందరమైన మిలనము జరిగింది అని అంటారు. కావున తప్పకుండా వారు వస్తారు కదా. ఈ లెక్క గురించి ఎవ్వరికీ తెలియదు. మొట్టమొదట దేవీ-దేవతల ఆత్మలు వేరయ్యాయి. ఇది జ్ఞానము, ఇది ఎవరికైనా అర్థం చేయించాలి. ఆత్మల తండ్రి అయితే ఉన్నారు కదా. ఇప్పుడు - ఓ ఆత్మల్లారా, మీ పరమపిత పరమాత్మని యొక్క కర్తవ్యము గురించి తెలియజేయండి. మీకు తెలియదా? తమ తండ్రి కర్తవ్యము గురించి తెలియని పిల్లలైతే ఉండనే ఉండరు. తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు - మీకు మీ జన్మల గురించి తెలియదు, నేను అర్థం చేయిస్తాను. మొట్టమొదట దేవీ-దేవతలు ఎవరైతే ఉన్నారో, వారు ఇన్ని జన్మలు తీసుకుంటారు. కావున లెక్క వేయండి - ఇతర ధర్మాలవారు ఎన్ని జన్మలు తీసుకుంటూ ఉండవచ్చు? ఎక్కువలో ఎక్కువ ఇన్ని జన్మలు అని నిరూపించి తెలియజేయాల్సి ఉంటుంది. వృక్షం వృద్ధి చెందుతూ ఉంటుంది. మొట్టమొదట దేవీ-దేవతలు ఉండేవారు, వారే 84 జన్మలు తీసుకుంటారని చెప్పడం జరుగుతుంది. ఇది భారత్ యొక్క జ్ఞానం కదా. ప్రాచీన భారత్ యొక్క జ్ఞానాన్ని ఎవరు ఇచ్చారు? దీనిని భగవంతుడే ఇచ్చారు. గాడ్ ఫాదర్ నాలెడ్జ్ ఫుల్ కదా. బ్రహ్మను కూడా నాలెడ్జ్ ఫుల్ అని అనరు, అలాగే శ్రీకృష్ణుడిని కూడా అనరు. శ్రీకృష్ణుని మహిమయే వేరు. ఇది అర్థం చేసుకోవాల్సిన చాలా స్పష్టమైన జ్ఞానము. భగవంతుడైతే అందరికీ ఒక్క నిరాకార పరమపిత పరమాత్మయే. వారు రచయిత. శ్రీకృష్ణుడు రచన. ఉన్నతోన్నతుడైన భగవంతుడైతే ఒక్కరే కదా. వారిని సర్వవ్యాపి అని అనలేరు. భారత్ లో ఉన్నతోన్నతమైనవారు ప్రెసిడెంట్, ఆ తర్వాత నంబరువారుగా ఇతరులు ఉన్నారు. అందరి కర్తవ్యాలను గురించి తెలియజేస్తారు. అంతేకానీ అందరూ ఒక్కరే అని కాదు. ప్రతి ఆత్మకు అవినాశీ పాత్ర లభించి ఉంది, దీనిని నిరూపించాలి. పరస్పరంలో చర్చించుకుని సలహాలు తీసి, సేవా ప్లాన్లను తయారుచేయాలి. కానీ ఎవరి లైన్ అయితే క్లియర్ గా ఉండదో, ఏవైనా వికారాలు ఉంటాయో, నామ-రూపాల్లో చిక్కుకుని ఉంటారో, వారి ద్వారా ఈ పని జరగదు. ఇందులో లైన్ చాలా క్లియర్ గా ఉండాలి. రిజల్టు అయితే అంతిమంలోనే వెలువడుతుంది. ఇప్పుడు అందరూ నంబరువారుగా ఉన్నారు. మనుష్యులు - ఈ వ్యాస భగవానుడే శాస్త్రాలను తయారుచేసారు అని అంటారు, కానీ ఇప్పుడు వ్యాసుడైతే భగవంతుడు కాలేరు. వాస్తవానికి ధర్మశాస్త్రాలు నాలుగే. భారత్ యొక్క ధర్మశాస్త్రమైతే మాతా-పిత అయిన ఒక్క గీతయే. వారసత్వం వారి నుండే లభిస్తుంది. తల్లి ద్వారా తండ్రి నుండి వారసత్వం లభిస్తుంది. గీతా మాత యొక్క తండ్రి రచయిత. కావున గీత ద్వారానే తండ్రి ప్రాచీన సహజ రాజయోగము యొక్క జ్ఞానాన్ని ఇచ్చారు. గీత అయితే భారతఖండము యొక్క శాస్త్రము. ఆ తర్వాత ఇస్లాముల ధర్మశాస్త్రము ఇస్లాములది, బౌద్ధుల ధర్మశాస్త్రము బౌద్ధులది, క్రిస్టియన్ల ధర్మశాస్త్రము క్రిస్టియన్లది. గీత అయితే అందరికీ మాత-పిత వంటిది, మిగిలిన శాస్త్రాలు పిల్లలు వంటివి. అవి తర్వాత వెలువడ్డాయి. ఇకపోతే ఇన్ని వేదాలు-ఉపనిషత్తులు మొదలైనవన్నీ ఏ ధర్మానికి చెందినవి? వీటిని ఎవరు ఉచ్చరించారు, వాటి నుండి ఏ ధర్మము వెలువడింది అన్నదైతే తెలియాలి. ఏ ధర్మమూ వెలువడలేదు. మొట్టమొదట - గీతను ఖండితం చేయడం జరిగింది అని నిరూపించాలి. తండ్రికి బదులుగా కొడుకు పేరును వేసేసారు. జీవిత-చరిత్రలైతే అందరివి వేరు-వేరు. తండ్రి అంటారు - సర్వ ధర్మాలను పరిత్యజించి... నన్నొక్కరినే స్మృతి చేయండి. పరమాత్మ ఆత్మలతో అంటారు - మీరు అశరీరులుగా అవ్వండి, నన్ను స్మృతి చేయండి. అశరీరి అయిన తండ్రియే ఇది చెప్పగలరు. సన్యాసులు చెప్పలేరు. ఇవి గీతలోని పదాలు. అన్ని ధర్మాలవారికి - అశరీరి భవ అని చెప్తారు. ఇప్పుడు నాటకం

పూర్తవుతుంది. దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలను త్యజించి నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీరు నా వద్దకు వచ్చేస్తారని అందరికీ మంత్రము లభిస్తుంది. ముక్తి తర్వాత జీవన్ముక్తి తప్పకుండా ఉంటుంది. ముక్తి మీదగా జీవన్ముక్తి పదవి లభిస్తుంది. ఎవరు వచ్చినా సరే, వారంతా సతో, రజో, తమోలను దాటుతారు. వివరణ ఎంత బాగుంది. కానీ పిల్లలు ఒక చెవి నుండి విని ఇంకొక చెవి నుండి వదిలేస్తారు. వాస్తవానికి ఇది చాలా సహజము.

మీరు అన్నిచోట్ల ప్రదర్శనీలను పెట్టండి, ఇది వార్తాపత్రికల్లో కూడా రావాలి. దీని కొరకు మీరు ఖర్చు చేయవచ్చు, తద్వారా అందరూ వినగలగాలి. వార్తాపత్రికల్లోనైతే తప్పకుండా వేయాలి. పిల్లలకు ఎంతో నషా ఉండాలి. ఇకపోతే సమయమైతే చాలా కొద్దిగానే మిగిలి ఉంది. అతీంద్రియ సుఖము యొక్క అనుభూతి గురించి గోప-గోపికలను అడగండి. వీరు గోపీ వల్లభుని గోప-గోపికలు అన్న గాయనము ఉంది. గోప-గోపికలు సత్యయుగంలోనూ ఉండరు, కలియుగంలోనూ ఉండరు. అక్కడ లక్ష్మీదేవి, రాధాదేవి ఉంటారు. గోప-గోపికలు ఇప్పుడు ఉన్నారు, వారు గోపీ వల్లభుని పిల్లలైన మనుమళ్ళు-మనుమరాళ్ళు. తప్పకుండా తాతగారు కూడా ఉంటారు. తాతగారు, బాబా మరియు మమ్మా - ఇది సంగమయుగంలోని కొత్త రచన. తండ్రి అంటారు - నేను కల్ప-కల్పము, కల్పము యొక్క సంగమయుగంలో కొత్త ప్రపంచాన్ని తయారుచేయడానికి వస్తాను. మీరు అసురీ సంతానము నుండి ఈశ్వరీయ సంతానముగా అయ్యారు, తర్వాత దైవీ సంతానముగా అవుతారు. ఆ తర్వాత 84 జన్మలలో క్షత్రియ, వైశ్య, శూద్ర సంతానముగా అవుతారు. దానితో పాటుగా వృద్ధి కూడా జరుగుతూ ఉంటుంది. వృక్షము కూడా పూర్తిగా సంపూర్ణమవ్వాలి. ప్రళయం కూడా జరగదు. భారత్ అవినాశీ ఖండము. భారత్ ను ఎంతగానో మహిమ చేయాలి. భారత్ అన్ని ఖండాలలోకల్లా శ్రేష్ఠమైనది. ఇది ఎప్పటికీ వినాశనమవ్వదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

రాత్రి క్లాసు 16-4-68

సంగమయుగము ఎప్పుడుంటుంది అన్నది బ్రాహ్మణ పిల్లలైన మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు. ఈ కల్పం యొక్క సంగమయుగానికి ఎంతో మహిమ ఉంది. తండ్రి వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారు. సత్యయుగం కొరకైతే తప్పకుండా సంగమయుగమే వస్తుంది. అందరూ మనుష్యులే - వారిలో కొందరు కనిష్టులుగా, కొందరు ఉత్తములుగా ఉన్నారు. మీరు పురుషోత్తములు, మేము కనిష్టులము అని దేవతల ఎదురుగా మహిమను గానం చేస్తారు. నేను ఇలా ఉన్నాను, అలా ఉన్నాను అని తమకు తామే అంటారు.

ఇప్పుడు ఈ పురుషోత్తమ సంగమయుగము గురించి బ్రాహ్మణులైన మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు. మనుష్యులకు తెలిసే విధంగా ఈ విషయాన్ని ఎలా ప్రచారం చేయాలి. సంగమయుగంలో భగవంతుడే వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారు. మనం రాజయోగాన్ని నేర్చుకుంటున్నామని మీకు తెలుసు. ఇప్పుడు ఈ విషయం మనుష్యులకు తెలిసే విధంగా ఎటువంటి యుక్తులు రచించాలి. కానీ ఇది మెల్ల-మెల్లగా జరుగుతుంది, ఇప్పుడు ఇంకా సమయం ఉంది. ఎంతో గడిచిపోయింది, కొద్దిగానే మిగిలి ఉంది... మనం చెప్పినట్లయితే మనుష్యులు త్వరత్వరగా పురుషార్థం చేస్తారు. లేదంటే ఈ జ్ఞానము క్షణంలో లభిస్తుంది, తద్వారా మీరు అదే సమయంలో క్షణంలో జీవన్ముక్తిని పొందుతారు. కానీ మీ తలపై అర్ధకల్పపు పాపము ఉంది, అది ఒక్క క్షణంలో ఏమైనా కట్ అవుతుందా. దీనికైతే సమయం పడుతుంది. ఇప్పుడింకా సమయం ఉంది, అప్పుడే మనం బ్రహ్మాకుమారీల వద్దకు ఎందుకు వెళ్ళాలి అని మనుష్యులు భావిస్తారు. సాహిత్యము నుండి విషయాలను తప్పుగా కూడా తీసుకుంటారు. భాగ్యంలో లేకపోతే దానిని తప్పుగా తీసుకుంటారు. ఇది పురుషోత్తములుగా అయ్యే యుగమని మీరు అర్థం చేసుకున్నారు. వజ్రతుల్యంగా అవుతారు అన్న గాయనము ఉంది కదా. ఆ తర్వాత తగ్గిపోతుంది. బంగారు యుగము, వెండి యుగము, ఈ సంగమయుగము వజ్రతుల్యమైన యుగము. సత్యయుగము బంగారు యుగము. స్వర్గం కన్నా ఈ సంగమము బాగుంటుందని, ఇది వజ్రతుల్యమైన జన్మ అని మీకు తెలుసు. అమరలోకము యొక్క గాయనం ఉంది కదా. అది తర్వాత తగ్గిపోతూ ఉంటుంది. పురుషోత్తమ సంగమయుగము వజ్రతుల్యమైనదని, సత్యయుగము బంగారమువంటిదని, త్రేతాయుగము వెండివంటిదని కూడా మీరు వ్రాయవచ్చు. సంగమంలోనే మనం మనుష్యుల నుండి దేవతలుగా అవుతాము అని కూడా మీరు అర్థం చేయించవచ్చు. 8 రత్నాలతో మాలను తయారుచేస్తారు కదా, అందులో వజ్రాన్ని మధ్యలో పెట్టడం జరుగుతుంది. సంగమం యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. సంగమయుగము వజ్ర

సమానమైనది. సంగమయుగంలో వజ్రానికి ఉన్నంత విలువ ఉంది. యోగము మొదలైనవి నేర్పిస్తారు, దానిని ఆధ్యాత్మిక యోగము అని అంటారు. కానీ ఆత్మికమైనవారు తండ్రియే. ఆత్మిక తండ్రి మరియు ఆత్మిక జ్ఞానము సంగమయుగములోనే లభిస్తుంది. మనుష్యులెవరిలోనైతే దేహ-అహంకారము ఉంటుందో, వారు అంత త్వరగా ఎలా ఒప్పుకుంటారు. పేదలు మొదలైనవారికి అర్థం చేయించడం జరుగుతుంది. కావున సంగమయుగము వజ్రతుల్యమైనదని, దాని ఆయువు ఇంత అని కూడా వ్రాయాల్సి ఉంటుంది. సత్యయుగము బంగారుయుగము కావున దాని ఆయువు కూడా ఇంత అని వ్రాయాలి. శాస్త్రాలలో కూడా స్వస్తికను చూపిస్తారు, కావున పిల్లలైన మీకు కూడా ఇది గుర్తున్నట్లయితే ఎంత సంతోషం ఉంటుంది! విద్యార్థులకు సంతోషం ఉంటుంది కదా. విద్యార్థి జీవితము అత్యంత ఉత్తమమైన జీవితము. ఇది సంపాదనకు ఆధారము. ఇది మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే పాఠశాల, దేవతలు విశ్వాధిపతులుగా ఉండేవారు. ఇది కూడా మీకు తెలుసు. కావున మీకు అపారమైన సంతోషముండాలి, అందుకే అతీంద్రియ సుఖము గురించి గోపీ వల్లభుని గోప-గోపికలను అడగండి అన్న గాయనం ఉంది. టీచరు అంతిమం వరకు చదివిస్తారు కావున వారిని అంతిమం వరకు స్మృతి చేయాలి. భగవంతుడు చదివిస్తారు మరియు భగవంతుడు తోడుగా కూడా తీసుకువెళ్తారు. వారిని - ముక్తిప్రదాత, మార్గదర్శకుడా, మమ్మల్ని దుఃఖము నుండి విడిపించండి అని పిలుస్తారు కూడా. సత్యయుగంలో దుఃఖము ఉండనే ఉండదు. విశ్వంలో శాంతి ఏర్పడాలి అని అంటారు. ఇంతకుముందు ఎప్పుడైనా శాంతి ఉండేదా అని అడగండి. అది ఏ యుగము? ఇది ఎవ్వరికీ తెలియదు. రామరాజ్యం సత్యయుగము, రావణ రాజ్యం కలియుగము, ఇదైతే తెలుసు కదా. పిల్లలు అనుభవాన్ని వినిపించాలి. నా హృదయం యొక్క అనుభూతిని ఏమని వినిపించను. అనంతమైన రాజ్యాధికారాన్ని ఇచ్చే అనంతమైన తండ్రి లభించారు, ఇంకే అనుభవాన్ని వినిపించను. ఇంకే విషయమూ లేదు. ఇటువంటి సంతోషము ఇంకేదీ ఉండనే ఉండదు. ఎవరైనా ఎవరిపైనైనా అలిగి వాస్తవానికి ఇంట్లో కూర్చుండిపోకూడదు. అలా చేస్తే తమ అదృష్టంపై అలిగినట్లే. చదువుపై అలిగితే ఇంకేం నేర్చుకుంటారు? తండ్రి బ్రహ్మా ద్వారా చదివించాల్సిందే. కావున ఎప్పుడూ పరస్పరం అలగకూడదు. ఇదంతా మాయ. యజ్ఞంలో అసురుల విఘ్నాలైతే కలుగుతాయి కదా. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి మరియు దాదా యొక్క ప్రియస్మృతులు మరియు గుడ్ నైట్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి ఏదైతే వినిపిస్తారో దానిని ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేయకూడదు. జ్ఞానము యొక్క నషాలో ఉంటూ అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేయాలి.

2. అందరికీ క్షణంలో ముక్తి-జీవన్ముక్తుల అధికారాన్ని ఇచ్చేందుకు ఈ మహామంత్రాన్నే వినిపించాలి - ''దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలను త్యజించి తండ్రిని స్మృతి చేయండి.''

వరదానము:- క్లియర్ బుద్ధి ద్వారా ప్రతి విషయాన్ని పరిశీలించి యథార్థ నిర్ణయము తీసుకునే సఫలతా మూర్త భవ

బుద్ధి ఎంతగా క్లియర్ గా ఉంటుందో, అంతగా పరిశీలనా శక్తి ప్రాప్తిస్తుంది. ఎక్కువ విషయాలను ఆలోచించేందుకు బదులుగా ఒక్క తండ్రి స్మృతిలో ఉండండి, తండ్రితో క్లియర్ గా ఉన్నట్లయితే ప్రతి విషయాన్ని సహజముగానే పరిశీలించి యథార్థ నిర్ణయాన్ని తీసుకోగలుగుతారు. ఏ సమయంలో ఎటువంటి పరిస్థితియో, సంబంధ సంపర్కములోని వారి మూడ్ ఎలా ఉంటుందో, ఆ సమయంలో అదే విధముగా నడుచుకోవడము, దానిని పరిశీలించి నిర్ణయము తీసుకోవడము, ఇది కూడా చాలా పెద్ద శక్తి, అది సఫలతా మూర్తులుగా తయారుచేస్తుంది.

స్లోగన్:- ఎవరైతే ఈ జగత్తు నుండి అంధకారాన్ని తొలగించేవారిగా ఉంటారో, ఇంకా అంధకారములోకి వచ్చేవారిగా ఉండరో, వారే జ్ఞాన సూర్యుడైన తండ్రితో పాటు లక్కీ సితారలు.